# కథ

**చిన్నారావు పెళ్ళి చిట్టెమ్మతో వైభవంగానే జరిగింది. అర్భకంలాంటి చిన్నారావుకి అద్దంలాంటి చిట్టెమ్మ దొరికిందని నలుగురూ మెచ్చుకున్నారు.**

**తనకెలాంటి పిల్ల కావాలో చిన్నారావు నిష్కర్షగా చెప్పినపుడు అందరూ ఆశ్చర్య పోయినా, అలా చెప్పటానికి చిన్నారావు కారణాలు చిన్నారావుకున్నాయి.**

**అతడు చిన్నప్పటి నుంచీ కూడా బొద్దుగా, బుద్ధిగా ముద్దులు మూట కడుతూ వుండేవాడు.**

"అయ్యా! బాంకు మానేజరుగారూ మేము లోను అడిగినప్పుడు హామీ చూపించ మనడం బాగుండలేదు. మీ బాంకులో డబ్బు దాచినప్పుడు మేము మిమ్మల్ని హామీ అడిగామా చెప్పండి"

- వి.వి. సీతారామదాస్, గుంటూరు.

టీనేజ్‌లో ముందుకు సాగేకొద్దీ చక్కటి ఫిజిక్‌తో బాటు అతడిలో ఆకర్షణ కూడా పేరుకుంటూ వచ్చింది. అతణ్ణి చూస్తే ఎన్నో తీయని తలపులు ఎందరో ఆడపిల్లల గుండె తలుపుల్ని తడుతుండేవి.

విచిత్రంగా తన బాబాయి పెళ్ళిలో గునగున లాడుతూ తిరుగుతూన్న చిన్నారావుని చూసి పెళ్ళికి వచ్చేసిన బంధువర్గంలోని ఒక ప్రౌఢ విపరీతంగా మోజ పడిపోయింది.

"ఏమోయ్ చిన్నా, మహా సంతడిగా తిరిగేస్తున్నావ్.. జాగ్రత్త.. ఏ పిల్లయినా నీ బుగ్గల్ని చూసి బూరెలనుకుని కసుక్కున కొరికెయ్యగలదు" కసికసిగా అంది చిన్నారావు భుజాలు పట్టుకొని నిలేసి.

చిన్నారావు మహా సిగ్గుపడిపోయి ముసి ముసి నవ్వులు నవ్వాడు. అప్పుడు అతడి బుగ్గలమీద మెదిలిన సుడి గుండాలు చూసి ఆమె మరింత ముచ్చటపడిపోయింది.

అప్పటికప్పుడే అలా ఓ రెండుమూడుసార్లు పని కట్టుకుని అతనికి తారసపడి తన మాటలకి చిన్నారావు సిగ్గుతో మెలికలు తిరిగిపోయేలా చేసింది. మరోసారి ఎదురుపడి అంది. 'ఇదో చిన్నా, ఓ చిన్న పని వుంది ఇటు రావోయ్' అని అందరూ పెళ్ళికి తరలిరాగా ఖాళీగా వున్న విడిది గృహానికి తీసుకువెళ్ళింది.

కల కలా కబుర్లు చెబుతూ ఆమె వెంట వెళ్ళిన అతడు, తీరా అక్కడికి వెళ్ళాక ఆమెచేసే పనులకి సిగ్గుతో బిక్కచచ్చిపోయాడు. ఆమేం చేస్తూందో అప్పటే అర్థం కాలేదు. ఆమె మాత్రం చక్కగా నవ్వుతూ, సర్దాగా కబుర్లు చెబుతూ చక చకా ఏమేమో చేసేసింది-

అదేమిటో వివరంగా తెలియటానికి అతడికి అలాంటివే మరో రెండు అనుభవాలూ, రెండు సంవత్సరాలూ పట్టింది. ఆ తరువాత కూడా చిన్నారావుకి అలాంటి అనుభవాలు అడపాదడపా ఎదురయ్యాయ్.

అయితే వ్యసనం ఏర్పడకపోయినా, కొంత బుద్ధిమంతుడూ కావటం మూలాన బరితెగించి బజారున మాత్రం పడలేదు. అలాంటి చిన్నారావుకి పెళ్ళి చేయాలని తల్లిదండ్రులు తలపెట్టగానే, తన అనుభవాలు గుర్తుకురాగా ఆలోచనలో పడ్డాడు. 'అమ్మో తను మాత్రం తన కాబోయే భార్యగా మంచి అమాయికమైన పిల్లనే, సద్గుణ సంపన్నని ఎంచుకోవాలి' అని ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చాడు. ఆ నిర్ణయాన్ని వెల్లడించాడు.

"నాకు కాబోయే భార్య ఒద్దికగా, సంసారపక్షంగా తల్లిదండ్రుల చాటున పెరిగి వుండాలి. ఉద్యోగం చేసే అవసరం లేదు కనకా, నాతో మాత్రం కాపురం.. ఛ..ఛ.. నాతో కాపురం మాత్రం చేస్తే చాలు కనకా చదువుకుని వుండకూడదు. ఇక వ్యవహారాలు చూసే అవసరం అసలు వుండదు కనక ఎంత అమాయకురాలైతే అంత మంచిది. చక్కగా యింటి పట్టున వుండి సంసారాన్ని దిద్దుకుంటుంది. అయితే, అద్భుతమైన అందంగా మాత్రం వుండాలి. కట్నకానుకలు కూడా అంత ముఖ్యం కాదు."

చిన్నారావు వెల్లడిచేసిన అభిప్రాయాల వెనుక వున్న అతడి అసలు ఉద్దేశ్యం వివరించనవసరం లేదనుకుంటా. ఈ రోజుల్లో చిన్నారావు స్పెసిఫికేషన్స్‌కి అందరూ ముందు ఆశ్చర్యపోయినా, వెంటనే అతడి మంచితనాన్ని, సింప్లిసిటీని కాంప్లిమెంట్ చేశారు.


అనుభవజ్ఞుడైన పేరయ్య చిన్నారావు కోరిక మేరకి వెతికి వెతికి ఓ సంబంధం పట్టుకొచ్చాడు. పిల్ల పేరు చిట్టెమ్మ. వినగానే 'ఛీ- చిట్టెమ్మేమిటీ ఛండాలంగా' అనే శాడు చిన్నారావు. "అలా అనెయ్యకు బాబూ.. పిల్లని చూసి చెప్పు.. పేరుదేముంది మన యిష్టం వచ్చినట్లు మార్చుకోవచ్చు కదా" అన్నాడు పేరయ్య.

'నిజమే కదా' అనుకున్నాడు చిన్నారావు.

"పైగా పిల్లకూడా మహా అమాయకురాలు. యింత చక్కటి పిల్ల చిక్కటం మాటలు కూడా కాదు" అన్న పేరయ్య మాటల్ని మననం చేసుకున్నాడు.

చూపులకి వెళ్ళిన చిన్నారావు పిల్లని చూసి ఐసయిపోయాడు. అందం, ఆకర్షణలని కలిపి పోతపోసినట్లున్న ఆమె విగ్రహాన్ని, బంగారు వర్ణాన్ని చూసి గుమ్మయిపోయాడు. తక్షణం తన అనుమతిని తెలియజేసేశాడు. పెళ్ళినాటి రాత్రే శోభనం కూడా నిశ్చయించారు.

** ** **



# "ఛీ-సిగ్గులేదూ"

## — ఉమాధర్

సనాతనమైన పందిరి పట్టె మంచం మీద విలాసంగా కూర్చున్నాడు చిన్నారావు వ్రేలాడుతున్న మల్లెదండల్ని వాసన చూస్తూ. అర్భాటమేమీ లేకుండా చిట్టెమ్మని తల్లి తీసుకువచ్చి గది బయట దింపి వెళ్ళిపోయింది.

చిట్టెమ్మ బుద్దులు మూట కట్టుకుని లోనికి వచ్చి, తలుపులు చేరవేసి చిన్నారావుకేసి చూసి మధురంగా నవ్వింది.

ఇప్పుడూ చిన్నారావే సిగ్గుపడిపోయాడు.

"తలుపు గడియవేసిరా.." తీవిగా అన్నాడు. మొదట అతడికేసి ఆశ్చర్యంగా చూసినా అతడు చెప్పినట్టు చేసింది.

అంతలో మంచం దిగి వచ్చిన చిన్నారావు చిట్టెమ్మ దగ్గరగా వచ్చి పొదివి మంచంవేపు నడిపించుకు వెళ్ళాడు.

సిగ్గుమొగ్గ తెయ్యగా చిన్నారావు బాహువుల్లో ఒదిగి పోయి, ముడుచుకుపోయింది చిట్టెమ్మ.

"ఏమైనా మాట్లాడు.. పెళ్ళికి వచ్చిం దగ్గర్నుంచి నీ నోట ఒక్క మాట కూడా వినలేదు" మురిపెంగా అన్నాడు చిన్నారావు చిట్టెమ్మని మంచంమీద తన ప్రక్కనే కూర్చోబెట్టుకుంటూ. "మన పెళ్ళయిపోయి నట్టేనా.. యిక మాట్లాడొచ్చా.." ముద్దు ముద్దుగా అంది చిట్టెమ్మ గోళ్ళు కొరుకుతూ.

"అమ్మో! భలే చిత్రంగా మాట్లాడుతావే! ఎందుకు మాట్లాడకూడదూ.." చిద్విలాసంగా అన్నాడు చిన్నారావు.

"మరేమో.. అమ్మ పెళ్ళి అయేంతవరకూ నన్ను నోరెత్తద్దని చెప్పిందిగా.." నవ్వు నవ్వుగా అంది.

తల్లి ఆమెని పెంచిన కట్టుబాటుకీ, ఆమె ఒద్దికకీ మైమరచిపోయాడు చిన్నారావు.

ఎదురుగా పెళ్ళి పువ్వు తిమబండారాల్లోంచి నోరూ రిస్తున్న బందరు తొక్కుడు లడ్డు ఒకటి తీశాడు.

"నీకు సగం.. నాకు సగం.. ముందు నీకు.." మురిపెంగా అంటూ ఎడం చేత్తో చిట్టెమ్మని చుట్టి, కుడి చేత్తో లడ్డూని ఆమె నోటికి అందించాడు.

"ఛీ.. పాడు.. నాకలా యిష్టం వుండదు.." రెండు చేతులూ నోటికడ్డం పెట్టుకుని చక్రాల్లాంటి కళ్ళు తిప్పుతూ మారాం చేసింది.

"అమ్మో! కొంపతీసి నా నోటితోగాని నీ నోటి కందించాలంటావా ఏమిటి?" తన పాత అనుభవం ఒకటి గుర్తురాగా కంగారుగా అన్నాడు.

"ఛీ.. పాడు.. ఆపెయ్యి.. ఎంగిలి కదూ.." చేతుల్తో కళ్ళని కూడా కప్పుకుంటూ మరింత ముడుచుకు పోయింది.

"ఓహ్" తృప్తిగా నవ్వాడు చిన్నారావ్ చిట్టెమ్మ అమాయకత్వానికి.

"ఓసి పిచ్చిపిల్లా.. ఇదే ఎంగిలంటే మరి దీన్నేమం టావ్.." దర్పంగా అంటూ, ముఖాన్ని కప్పిన ఆమె చేతుల్ని విడదీసి ఆమె పెదాలపై బలంగా ముద్దు పెట్టాడు.

'తప్'మని గూబ అదిరిపోయింది చిన్నారావుకి. కళ్ళ నీళ్ళు తిరిగాయి. జరిగిందేమిటో అర్థం కావటానికి అర క్షణం పట్టింది. అర్థమయ్యాక తన భార్య విపరీత చేష్టకి నిశ్చేష్టుడయ్యాడు. అతడి కళ్ళలో నీళ్ళు చూసి కరిగి పోయింది చిట్టెమ్మ.

"అయ్యో.. పాపం. ఏడుస్తున్నారా.. దెబ్బ గట్టిగా తగిలిందా.." ప్రేమగా అతడి కళ్ళు తన కొంగుతో వత్తుతూ అంది.


"అయినా ఆడపిల్లని అలా ముద్దు పెట్టటం మరి తప్పుకదూ.." బుంగమూతితో అంది.


అమాయకపుపిల్ల కావాలనుకుంటే యిదెక్కడో తింగరిమేళం తగుల్కొన్నట్లుందేమిట్రా బాబూ అను కున్నా లోపల్లోపల స్ఫటికంలా స్వచ్ఛమైన తన భార్య అమాయకత్వానికి సంబరపడిపోకుండా వుండలేక పోయాడు.

ఈ అమాయకురాల్ని మెల్లగా లాలించి సాలించా లనుకున్నాడు. తన కబుర్లతో నవ్వించాడు. చక్కిలిగిలి పెట్టి ఆడించాడు. ఎన్నిచేసినా తన చేష్టలతో తనే వేడెక్కిపోయాడుగానీ, ఆమె మాత్రం 'ఆ రకంగా' చలించినట్లు లేదు. ఎంత చెప్పినా ఆ విషయం వచ్చే టప్పటికి మాత్రం దరిచేరనివ్వటం లేదు. యిహ యిలా కాదనుకున్నాడు.

"లైటార్పిరా— నీకో మంచి ఆట నేర్పుతాను" అన్నాడు.. అలాగే చేసి వచ్చింది, "హాయ్.. హాయ్.. చీకట్లో ఎలా ఆడతామబ్బా" అంటూ.

అతడిలో విగ్రహం





పూర్తిగా వదలింది. భార్య కొంగు తప్పించాడు.

కీచుగా అరిచింది చిట్టెమ్మ.

ఆమె విదిలింపుకి మంచంమీంచి కిందపడి నడ్డి విరిగి నంత పనయ్యింది చిన్నారావుకి.

''ఛీ.. సిగ్గులేదూ..'' విదిలింపుతోబాటు ఛీత్కారం కూడా చేసింది చిట్టెమ్మ.

చిన్నారావు తేరుకునేలోగా గదిలోంచి దబదబా బయటికి చక్కాపోయింది.

మెల్లగా లేచి లైటు వేశాడు. ఒళ్ళు మండిపోతూంది. మనస్సు కుతకుతలాడిపోతూంది. విసురుగా వాకిట్లోకి వచ్చాడు. మావగారూ, పేరయ్యా తీరుబాటుగా కిళ్ళీలు నముల్తూ కబుర్లు చెప్పుకుంటున్నారు. మీదపడి పేరయ్య కాలరు పుచ్చుకున్నంత పని చేశాడు చిన్నా రావు.

''ఏమిటి బాబూ ఈ విసురు?'' కంగారుగా అన్నాడు పేరయ్య.

''ఏవిటా? పందికొక్కులా కమీషను మెక్కి నాకో పిచ్చిమాలోకాన్ని అంటగడతావా'' గయ్యిమన్నాడు చిన్నారావు.

''అదేమిటి బాబూ! నువ్వేగా అమాయకమైన పిల్ల కావాలన్నావ్''.

''అన్నానయ్యా.. అన్నాను.. బుద్ధిలేక అన్నాను. అమాయకపు పిల్లంటే యిలాంటి.. యిలాంటి.. అమాయకం కాదు..'' ఎలా చెప్పాలో తెలియక గింజు కున్నాడు చిన్నారావు.

ఈ హడావుడంతా ఏమిటో అర్థంకాని చిట్టెమ్మ 'భోరు'మని ఏడుపు లంకించుకుంది.

''ఇదో ఇదో నువ్విలా భోరుమని రాగాలు తియ్యకు' గట్టిగా కసిరాడు చిన్నారావు. ''ఈ రోజుల్లో ఆడదాని కేక విన్పిస్తే చాలు అర్జెంటుగా పోలీసులొచ్చి మొగుళ్ళని పట్టుకుపోతున్నారు.. అదీ కొత్తగా పెళ్ళయిన కేసయితే 'మరీ ప్రమాదం'.'

చిన్నారావు మామ కల్పించుకున్నాడు.

''బాబూ.. ఏదో చిన్నపిల్ల.. నువ్వేమీ అనుకోకు. లోపలికి వెళ్ళు.. మీ అత్తగారు దానికి చెప్పి పంపిస్తుందో'

అవమానంతో ఒగురుస్తూ తిరిగి గదిలోకి చేరాడు. గుప్పుగుప్పుమన్న చిన్నారావు రొప్పు ఈ మధ్య అంతగా కన్పించని స్టీము ఇంజన్ని గుర్తుచేస్తోంది.

అడుగులో అడుగులేసుకుంటూ వచ్చింది చిట్టెమ్మ. ఆమెని చూడగానే చిన్నారావు ఆవేశం పటాపంచలయి పోయింది. 'ఎంతందంగా వుందీ!' ఎన్నోసారో మళ్ళీ అనుకున్నాడు.

ఈసారి చెప్పకుండానే తలుపు గడియేసింది.. చిన్నా రావు పొంగిపోయాడు.

''యేమండీ.. తప్పు చేశాను.. భరించండీ..'' విశాల మైన రెప్పల్ని టపటప లాడిస్తూ అంది.

''పర్లే.. పర్లే..'' బింకంగా అన్నాడు చిన్నారావు.

చిట్టెమ్మ చక్కగా వచ్చి ఏకాయెకి చిన్నారావు ఒళ్ళో చేరింది అతడి మెడచుట్టూ చేతులు వేసి.

చిన్నారావు ఉబ్బితబ్బిబ్బయిపోయాడు.

చిన్నారావు స్టన్నయిపోయేలా అతడి ముఖం నిండా చకచకా ముద్దులు గుప్పించేసింది.

చిన్నారావు ఉక్కిరి బిక్కిరయిపోయాడు. ఆమెని గట్టిగా కౌగిలించుకున్నాడు.

బందరు లడ్డూ చిన్నారావు నోటికందిస్తూ గారాలు పోతూ ముద్దుముద్దుగా చెప్పింది చిట్టెమ్మ.

''ఏమండీ.. నిజ్జంగా యిందాక నా తప్పేంటి? మరేమో.. అమ్మేమో.. మీ ఆయన ఏం చేసినా ఏమన కూడదు అనే చెప్పిందిగానీ మరీ.. యిలా ముద్దు పెడతారని.. సిగ్గులేని పని చేస్తారని చెప్పలేదు కదా.. మరి నాకెలా తెలుస్తుందండీ.. యిన్నాళ్ళనించీ యిలాంటివన్నీ మా శీనుబావ ఒక్కడే చేస్తాడేమో అను కుంటున్నాను..''

తనని చుట్టిన చేతులు విడిపోగా, దబ్బున శబ్దం కాగా చెప్పేది తక్కువ ఆపి బోల్డు ఆశ్చర్యపోయింది చిట్టెమ్మ.

వెల్లకిలా తెలివి తప్పి పడున్నాడు చిన్నారావు.

'ఇప్పుడేమయిందబ్బా.. నేను తొయ్యలేదు కూడా కదా..' అనుకుంటూ మంచం దిగి మళ్ళీ వాళ్ళమ్మ దగ్గరికి పరుగెత్తింది.

